


# ఉదయాస్తమయాల మధ్య

పిలుపాటి ఉమామహేశం

"మహేశం వచ్చేడన్నారెవరో.

అర్ధరాత్రి ఆ ఇంట్లోంచి మళ్ళీ గొల్లున ఏడుపులు వినబడ్డాయి.

చాలా అక్వర్డ్ పొజిషన్. అంతకన్నా అక్వర్డ్ సీను.

వచ్చింది స్వగృహానికైనా ఎంతో సంకోచంగా, అంతకన్నా భయంగా అడుగెట్టేడు. భార్య శారద వెండుమూలాలు. నెమ్మదిగా వెనకనే వచ్చి ఓ మూలగా వొదిగి నిల్చుబడింది పెద్దవాళ్ళందరూ అడ్డదిడ్డంగా పడుకునుండబట్టి.

అంతమంది పెద్దవాళ్ళు ఒకచోట చేరి అంతలా దుఃఖిస్తుంటే ఏం మాట్లాడాలో తోచలేదు మహేశానికి. తనకీ లోపల అంతకు రెట్టింపు దుఃఖం ఉన్నా అయిపోయిందేదో అయిపోయింది ఇప్పుడెంత ఏడ్చి ఏం ప్రయోజనం అని అన్పించడంమూలాన కొద్దిగా నిబ్బరంగా ఉండగల్గుతున్నాడు.

నున్నటిగుండులతో, ముద్దు జంధ్యాల్తో తెల్లని కొత్త పంచల్తో ఏదో వేషం కట్టి నట్టు కన్పిస్తున్నారు అన్నలిద్దరూను.

అందర్నీ తప్పించుకుంటూ తల్లి కోసం వెతికేయి అతని చూపులు. చూడ్డానికి మొహం చెల్లక గోడవేపు తిరిగి కొంగులో మొహం దాచుకుని కుళ్ళి కుళ్ళి ఏడుస్తోందామె.

పక్కనే చిన్న ప్రమిదెలో దీపం వెలుగుతోంది.

కాళ్ళూ చేతులూ ఆడ్లేదు మహేశానికి ఆ దృశ్యం చూస్తుంటే. ఒక నిమిషమాగి గుండె దిటవు చేసుకుని నెమ్మదిగా తల్లి దగ్గరికి నడిచేడు. భార్య నెమ్మదిగా అనుసరించింది.

'వొచ్చేవురా అబ్బీ! అంతా అయిపోయిందిరా నాన్నా— నన్నన్యాయంచేసి వెళ్ళిపోయేరా మీ నాన్న!' అంటూ ఘొల్లుమందావిడ.

దుఃఖంతో గొంతు పూడుకుపోగా నోట మాట రాలేదు మహేశానికి.

* * *

తెల్లవారింది.

ఎక్కడెక్కడి బంధువులూ పలకరించి పరామర్శించేరు మహేశాన్నీ భార్యనూ.

శారదను చూసి ఎన్నోనెల అనడిగేరు.

'నేడో రేపో అన్నట్టుగా ఉంది పరిస్థితి. టెలిగ్రాం అందగానే బయల్దేరినా కొద్ది వెనకాడి రైల్లో వొచ్చాం. అందుకే సమయానికి అందుకోలేకపోయేం' అన్చెప్పింది శారద అడిగిన వాళ్ళందరికీను.

ప్రయాణం మూలాన్నో ఎందుకో వొంట్లో పరిస్థితి కొద్దిగా అస్వస్థంగా ఉన్నా పైకి ఎవరితోనూ చెప్పలేకపోయింది చివరి గొడవల్లో వాళ్ళుండగా. ఈ తలనొప్పి కల్పించడమెందుకని.

సమయానికి లేరు కాబట్టి, అందరికన్నా ఆఖర్న వొచ్చేడు కాబట్టి తండ్రి అంత్య సమయం గురించి ఎవరికి తోచి నట్టు వారు చెబుతున్నారు.

తన ప్రమేయం లేకుండా చివరెట్లా మాట్లాడుకుంటున్నా మహేశం మాత్రం తన ధ్యాసలో తానున్నాడు.

మొదట్నుంచీ తను ఏ విషయాన్ని గురించి భయపడుతూ వొస్తున్నాడో అదే నిజమైందీవేళ.

ఎంతో కాలంగా తల్లిదండ్రుల వార్ధక్యాన్నీ, అనారోగ్యాన్నీ గమనిస్తూ భవిష్యత్తు గురించి భయపడుతూ వస్తూన్న తనకి విన్నటి వార్త ఆశ్చర్యాన్ని కలిగించలేదు. అనుకున్నంతా అయిందనిపించింది.

ఛీ! ఈ పెద్ద ప్రాణాలందరూ యింతే.. స్వంత ఊరూ స్వంత కొంపా అంటూ ఉన్న చోట్నుంచి కదల్రు... పెళ్ళైన కొత్తల్లోలాగా కొడుకులూ కూతుళ్ళూ చివరిదాకైన వాళ్ళైనా లింగు లిటుకుమంటూ కని పెట్టి చూసే దిక్కు లేకపోయినా యిద్దరే ఉంటారుగానీ... చక్కగా వచ్చి సంతానం దగ్గరుండి— వాళ్ళేదో ఇంత ఉడకేసి పెడితే స్తుంటే మనవళ్ళ ఆడుకుంటూ—కృష్ణా రామా అంటూ కాలం గడుపుతూ... కని పెంచినందుకు మేంగూడా ఏదో సాయం అన్న తృప్తి తమకు మిగుల్చుకోగూడదూ... పోయిన వార్త విని ఇన్ని నీళ్ళొదిలి పోవడమే మిగిలింది ఆఖరికి— అన్పించింది.

ఇప్పుడన్నా సెలవులకి ఊరెళ్ళినప్పుడు వయసు తెచ్చే నిగారింపువల్ల పుష్టిగా కనపడే తనవి... వాళ పోయే వయసుతో మరిన్ని ముడతలు పడిపోయిన ఎండిపోయే వాళ్ళని... పరికించి చూస్తున్నప్పుడు వారి జీవితాల్లో ఆసన్నమౌతూన్న చరమాంకాన్ని తల్చుకుని ఎంతగా భయపడేవాడో.. కొన్నాళ్ళు కొద్దిగా తన దగ్గరుంచుకుని కాస్త మంచి మందులూ మంచి వాతావరణం కల్పించి రేపు పోయే ప్రాణం ఇవాళే పోయేట్టున్నా వాళ్ళనేదో ఉడతా భక్తిగా కనిపెట్టుకు నుందామని ఎంత ఆరాటపడేవాడో— తన ఆలోచనల్ని పెద్దవాళ్ళామోదించనప్పుడు ఎంతగా బాధపడేవాడో...

సమీపిస్తున్న మృత్యుఛాయ వాళ్ళ కళ్ళలో చూస్తున్నప్పుడు ఎన్ని భయంకరమైన ఊహలు మదిలో మెదిలేవో...

జన్మనిచ్చి, పెంచి క్రమశిక్షణలో పెట్టి ఇంతవాణ్ణిచేసిన దైవస్వరూపుల వార్ధక్యంలో మంచానపడి కాలి ఈగల్ని గూడా తోలుకోలేని స్థితిలో ఉంటే చూసి సహించడమెలాగ ..

ఏ అర్ధరాత్రి నిద్రలోనో హఠాత్తుగా ఆవలించేసి కొయ్యబారిపోయే— కట్టెలా బిగుసుకుపోయిన ఆ శరీరాన్ని [illegible]

డా. పి వి. కె. రావ్, B.A. సెక్సు స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యవాచస్పతి ... ప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, ప్రమేహములు, శుక్లనష్టము ... రోగములకు, మా వద్ద ... ప్రయోగ శాస్త్రీయ చికిత్స ... చికిత్స గలదు.

రావూస్ క్లినిక్,

... రోడ్, తెనాలి, ఫోన్ : 700.

## ప్రెంచి భాష

... ఉచిత సమాచారం. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు, ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకోవచ్చును. ... ప్రాస్పెక్టస్ ... పంపవలెను.

Principal,
IMPERIAL INSTITUTES(A.P.W.)
Doriwalan, DELHI-110005.

## స్వయం ఉపాధి

ఫోటోగ్రఫీ మరియు ప్రెస్ ప్రింటింగు ... ద్వారా నేర్చుకొని ... సంపాదించవచ్చును. ... తెలుగు, ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో పుస్తకములు. ప్రాస్పెక్టసుకు వ్రాయండి :

KALAIMATHI NILAYAM (A.S.)
Nanjai Thalaiyur - 639204
TAMILNADU

SCIENCE has Solved the PROBLEMS
STOP GREY HAIR ... (Feel)
Unobtainable anywhere else in the world. ... BAL KALA TEL New Brilliantine Hair Colour ... Rs. 8/.only. by M. O. Advance ... Rs. 12/- by Money order Advance.
M/s. UNITED COMMERCIAL COY
Beat No. 32, Ambala Cantt. 133001(N.I)
Correspond in English (AMW/4/79)

# ఉదయాస్తమయాల మధ్య

...న్ని కూర్చొబెట్టి స్నానం చేయించి పాడెగట్టి తీసుకెళ్ళి నగ్నంగా కాల్చేసే దృశ్యాన్ని తప్పించుకోవడం తనవల్ల అయేపనేనా...

అదృష్టమో దురదృష్టమో తను సన్నాస్య సమయం రానే వచ్చినపుడు తను రావడం ఆలస్యమయింది.

అప్పటికే అసలు వ్యవహారమంతా జరిగిపోయింది. కాబట్టి జీవితాంతం ఆయన సజీవ రూపమే తన స్మృతిపథంలో నిలుస్తోంది.

అదిగూడా ఓ అదృష్టం కాదూ మరి!

'నువ్వుగూడా వస్తావుట్రా.'

పెద్దన్నయ్య కంఠంవిని స్పృహలోకొచ్చాడు మహేశం.

'ఎక్కడికి' అనడగబోయి, వాళ్ళన్న తీరు చూసి తమాయించుకున్నాడు. అన్న తిన్నదగ్గా, శాస్త్రోక్తంగా సిద్ధంగా ఉన్నాడు పితృకర్మకి ఉపక్రమించడం కోసం.

తనని చిత్తశుద్ధిగా తల్లి కంటిమీద పెట్టుకున్న సన్నివేశం గుర్తుకొచ్చింది మహేశానికి.

'ఇన్నాళ్ళూ తల కొరివి పెడ్తావన్న ఆశన్నా ఉండేది. ఇప్పుడది కూడా లేదు. మేం బతికుండగానే మహాయ్యకు తద్దినాలు పెట్టే దౌర్భాగ్యం పట్టింది నీకు.'

జన్మనిచ్చిన తండ్రికి కొరివిపెట్టి కర్మ చెయ్యలేకపోయినా, కనీసం ప్రేక్షకుడిగా నైనా ఆ కర్మలో పాల్గొనాలనిపించి, అదీ గాక ఆనవాయితీగా ఆయన పుట్టిల్లో కలిసిపోయిన ప్రదేశాన్ని చూడాలనిపించి మన్నాలు ఖుజానేస్కుంటూ 'పదండి' అన్నాడు తనుగూడా వెంట వస్తూ.

* * *

పుస్తకాల్లో వర్ణించినట్టు ఉడుతలు మ్రుయలూ, భేతాళులూ, దెయ్యాలూ, భూతాలూ, నక్కలూ రాబందులూ, సగం కాలిన శవాలూ ఏమీ కన్పించలేదు స్మశానంలో మహేశానికి.

'అక్కడక్కడా బూడిద కుప్పలూ, సగం కాలిన కట్టెలూ, సమిధలూ తప్పించి ఈ స్థలం చివర ఎలా వుంటుందో ఎక్కడా అలాగే ఉంది.

అన్నలిద్దర్నీ వీళ్ళా అరుగులో అర్చకులు శాస్త్రుల్గారి అడిగేదు రాద్యంగా తండ్రి ఎక్కడ దహనం చేయబడింది—

అయినా చూపించలేదు.

'చెల్లెలు చూస్తే ఏముందక్కడ!?'

ఏ క్యాంపువాళ్ళో నాలుగురాళ్ళు పెట్టుకుని వొండుకుపోయిన అవశేషాల్లా ఉన్నాయి.

పైకి అలా కన్పిస్తున్నా కానీ... దానికి ఆ ప్రదేశానికి ఒక ప్రత్యేకత ఉంది.

ఆ భూమ్మీద పుట్టి పెరిగి అరవైయేళ్ళు పైగా బతికి, ఎంతమందితోనో 'ఓహో' అనిపించుకున్న ఒక విశిష్టమైన వ్యక్తి జీవితాధ్యాయం ముగిసిపోయిన చోటది.

కొన్నేళ్ళ క్రితం ఏక్కడో ఓ ఘటిక గదిలో ఉద్భవించిన ప్రాణి ఇక్కడే విధంగా అంతమైందా.

మహేశం మనసు మూల్గింది.

ఆ బహాటువు రూపాన్ని అయిన రూపం ఓసారి మదిలో మెదిలింది.

తెల్లటి విగ్రహం... పట్టుపంచె ధోవతి... ఎవరో శ్రద్ధగా దూళ్ళ కత్తెరతో గీసినట్టుండే విభూతి రేఖలు... మధ్యలో గుండ్రటి అరచేతి సైజు కుంకుమ ఉండే పిలక... చెవులకి వ్రేలాడే కుండలాలు... మెడలో సింధూర తిలకం... మెడలో రుద్రాక్షమాల... ముఖంలో తేజస్సు... పెదవులపై చిన్నదా చెరగని చిరునవ్వు...

ఆ రూపం గుర్తుకొచ్చినా దివ్య వాణిలా విన్పించే ఆయన గొంతులో అతి స్పష్టంగా, మధురంగా వెలువడే మంత్రాలు చెవుల్లో ప్రతిధ్వనించేయి.

'కొద్ది దర్భలు తెచ్చుకురారా అబ్బీ.'

చిన్నన్నయ్య కేకతో ఈ లోకంలోపడి అక్కణ్ణించి నెమ్మదిగా కదిలేడు.

దర్భలు తెచ్చుకొచ్చి కొద్ది దూరంగా కూర్చొని అక్కడ జరిగే తతంగాన్ని చూడసాగేడు.

శాస్త్రుల్గారు మహాస్పష్టంగా చదివేస్తున్నారు మంత్రాలు.

మహేశానికి నవ్వొస్తోంది పెద్దన్నా, చిన్నన్నా వాళ్ళన్నీ వారడు గదా.

ఆయనేం చెప్తున్నాడో, వాళ్ళేంటున్నారో తెలీకుండా మంత్రాల మధ్యలో మాటిమాటికీ 'భాస్కరశాస్త్రి నామ ప్రేతాయాః' అన్న ముక్క చదివినప్పుడల్లా ఆదోలా బాధేసేది మహేశం.

'భాస్కరశాస్త్రి నామ ప్రేతాయాః'

'భాస్కరశాస్త్రి నామ ప్రేతాయాః'

ఒకటికి పదిసార్లు, పదికి వందసార్లు, వందకి వేలసార్లు అదేముక్క పలుకుతూ...

# విజయవాడలో క్రోక్విల్ క్లబ్ వార్షికోత్సవం

ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ క్లబ్ వార్షికోత్సవం - సిద్ధార్థి ఉగాదినాడు విజయవాడలో ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణగారు ముఖ్యఅతిథిగా హాజరై ఆశీస్సులందజేయగా వైభవంగా జరిగింది. ప్రముఖ కార్టూనిస్టు డా. యస్. జయదేవ్ బాబు ( మద్రాసు ) అధ్యక్షత వహించగా, నిర్మాత రచయిత అయిన శ్రీ ఎస్.వి. రమల్. నరసింహారావు ప్రధాన వక్తగా సభను రంజింపచేశారు. క్రోక్విల్ క్లబ్ పొరటి శ్రీ యస్. బి. శంకర కుమార్ ( "శంకు" ) ( హైదరాబాద్ ) క్లబ్ కార్యక్రమాలను, లక్ష్యాలను వివరించారు. ప్రముఖ కార్టూనిస్టు [కొలను వెంకటదుర్గా ప్రసాద్] "బాబు" కార్యక్రమ నిర్వహణలో పాలు పంచుకున్న ఈ వార్షికోత్సవానికి స్థానిక కార్టూనిస్టులేగాక మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాల నుంచి రాష్ట్రేతర కార్టూనిస్టులు కూడా వచ్చారు... శ్రీ రాధాకృష్ణగారు క్రోక్విల్ వార్షిక సంచికను కూడా ఆవిష్కరించారు. కార్టూనిస్టుల సామాజిక బాధ్యతను వారు తమ సందేశంలో ఉటంకించి "వ్యాఖ్యలు" లేకుండా, వ్యంగ్య చిత్రాలుగా వున్న "కార్టూన్"లు అధిక వివరణ వున్న కార్టూన్ల కన్నా ఎక్కువ మన్నన పొందుతాయని చెప్తూంటూ తెలుసుకోటూ కార్టూనిస్టుల కృషిని ప్రశంసించారు. తర్వాత సభ్యులు హాజరైంది తమ తమ సూచనలు చేశారు. వినోద కార్యక్రమం జరిగింది. "క్రోక్విల్" వార్షిక సంచిక "శంకు" నిర్విరామ కృషితో చక్కని ముద్రణతో కార్టూనిస్టులందరికీ ఉపయుక్తమైన పుస్తకంగా రూపొందింది. ఇటువంటి ఒరిజినల్ కార్టూన్ల సంకలనం దేశంలోనే మొట్టమొదటి ప్రయత్నం కావచ్చును. శ్రీ గోపాల్ ( మద్రాసు ) వందన సమర్పణ చేశారు.

---

త్రించి దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనింప సాగింది అతని మనసులో.

'భాస్కరశాస్త్రి నాను ప్రేతాయాః'

'భాస్కరశాస్త్రి నామ ప్రేతాయాః'

కట్టి తెంచుకున్న వరదలా, ఉవ్వెత్తున లేచిన ఉప్పెనలా ఒక్కసారి దుఃఖం పెల్లుబికింది.

'భాస్కరశాస్త్రిగారూ' అంటూ వింతో గౌరవంగా, మర్యాదగా పిల్చుకునేవారు. పిలువబడి వింతో గొప్పగా వరుస ప్రాతిష్ఠలో బ్రతికిన మనిషి ఇవేళ ప్రేతం ... కేవలం ఓ ప్రేతం ...

శాస్త్రులుగారు కాదు ... సిద్ధాంతిగారు కాదు ... పంతులుగారు కాదు ... ఆఖరికి ఓ మనిషి కూడా కాదు...ప్రేతం...కేవలం ఒక ప్రేతం...

తనని కని, పెంచి పెద్దచేసిన ఉత్తమ సంస్కారవంతుడైన వ్యక్తిని సంబోధిస్తూ 'ప్రేతాయాః' అని సంబోధిస్తున్న శాస్త్రులుగారి మీదవడి చేసి పిలిచేవాళ్ళల వింత కోపం వచ్చింది.

కానీ ఆయన తప్పేముంది ... ఆ మంత్రాలాయన రాయలేదుగా.

సిద్ధాంతిగారూ ... శాస్త్రులుగారూ అంటూ వింతో మందిచేత విశ్వాసాలను పొందుతున్నవాడు, మన్ననలందుకున్న పూజనీయుడైన వ్యక్తి ఇవేళ...భాస్కరశాస్త్రి నామ ప్రేతాయాః ... ఇదే ఈ లోకంలో ఆయన నిజమైన గుర్తింపు...అయినా అవే ఏమిటీ... అందరి గుర్తింపూ ఇంతే.

'ఫలానా నామ ప్రేతాయాః'

దేహాన్నేలినా, పండితులెందరు పెరిగినా, దిక్కులు లెక్కలేని ప్రతిభ గడించినా... ఎందుకు తెలివి జీవించినా...అందరి పేర్లూ ఆఖరి కింతే.

పడికెడు బూడిద...గుప్పెడు ఎముకలు ...

మనసు నిలుపుకోలేని మహేశానికి.

బుర్ర గిర్రున తిరిగిపోతోంది.

కళ్ళెదురుగా జరుగుతూన్న తంతు కనబట్టంలేదు.

పురోహితులు బట్టలయిలా చదూతూన్న శాస్త్రిగారి మంత్రాలు వినబట్టంలేదు.

ఒకే ఒక ముక్క...

ప్రేతాయాః...

ప్రేతాయాః

అదొక్కటే నిత్యం...

అదొక్కటే సత్యం...

ప్రేతాయాః...

ప్రేతాయాః...

*        *        *

గుమ్మంలో కటుగు పెడుతూండగానే పిలుగుతూ వినబడింది 'కొడుకు పుట్టేడు ... ప్రేయ అత్తి పేరు' అన్నారు.

వాళ్ళందరి మొహాలూ సంతోషంలో వెలిగిపోతున్నాయి.

ఎక్కి తిన్నాడు మహేశం.

'మీదు తాతగారి అనుమానంగానే ఉంది. మన వాడాపుడికో ఇదిగూడా వినుకుకొ అని చెప్పుకుంటాం. పాతాళ్ళగా చెప్పలేం. అలా తెలిస్తే, సత్యంగానే జరిగిపోతుందిలే...'

మహేశానికేమీ వినబట్టంలేదు.

వాళ్ళ మొహాల్లోని సంతోషం ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది. నిన్న-ఓ ప్రాణి పోయి - ఈపూట జరిగిపోయిన మొహాల్లో ఉన్నాయా. ఇవేళ ఓ ప్రాణి పుట్ట- లేటుగిలో అక్షలు ఉగిల్పుంతగా వెలిగిపోతున్నాయా.

ప్రాణిపి సినిమా చూసేటి రాపుత్రి మామూలుగాట్టు ఇంతలోనే ఎంత మార్పు !!

నిన్నటి దుఃఖం అప్పుడే మరుపైన కలా పోయింది - !

ఎందుకా విషాదం... ఎందుకీ వినోదం.

బిడారాలు... నెయ్యి విదలు...నాన్నపుట్టుక... చక్రభ్రమణం... చక్రభ్రమణం అంతా నక్రభ్రమణం... ఇందులో మన మహత్యమేమీ లేదు...మన ప్రమేయం లేదు... మన ప్రమేయం అసలే లేదు... సుఖానికి సత్యం... దుఃఖానికి ఏడవటం... ఇంతే మనిషి చేతిలో ఉన్నది... ఈ ప్రమేయం లేని దెబ్బలకి లొంగిపోతే...ఏమీ కూడా తెలియడుతున్నా... ఎన్నో పాత్రలకి ఎన్ని పేర్లు... ఎన్ని బంధాలు...

'అన్నా వాన్నపోలికలున్నాయి... వాన్న పేరు పెట్టాలంటుంది...'

'అవును. భాస్కర్ అంటే స్మార్టుగా ఉంటుంది. 'భాస్కరట భాస్కర్..భాస్కర్ భాస్కరశాస్త్రి ... భాస్కరశాస్త్రి నామ ప్రేతాయాః' భాస్కర్ నామ ప్రేతాయాః.. అయినా ప్రేతమే... నేనూ ప్రేతమే... నువ్వూ ప్రేతమే... అందరూ ప్రేతాలే... లోకంలో ఉన్నంత వరకే పేర్లు. ఆ తర్వాత... పడికెడు బూడిద.. గుప్పెడు ఎముకలు... అదే సత్యం... అదే నిత్యం... అదే పరమార్థం... ప్రేతాయాః... ప్రేతాయాః...

ఆ తర్వాత మహేశం ఏం అంటాడో కనబడే (?)